సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

కొల్చారం, జనవరి 28 : మండలంలోని పలువురు లబ్ధిదారులకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మంగళవారం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన ఏ. శ్రీనివాస్‌కు రూ.24 వేలు, కిష్టాపూర్ గ్రామానికి చెందిన కె. నవీన్‌కు రూ. 31 వేలు ఎమ్మెల్యే అందజేశారు. మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ముత్యంగారి మేఘమాల సంతోశ్ కుమార్, ఎంపీపీ మంజుల కాశీనాథ్, అరిగె రమేశ్, పడిగె నర్సింహులు, నాయకులు ఉన్నారు.

బీఆర్ఎస్‌నేతకు నివాళి

చిలిపిచెడ్, జనవరి 28 : మండలంలోని అజ్జమర్రి మాజీ బీఆర్ఎస్ ఎంపీటీసీ లచ్చమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి లచ్చమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించారు. మండలాధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. అనంతరం వారు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

లింగ ఆధారిత హింసను నిరోధించాలి

సీనియర్ సివిల్ న్యాయమూర్తి జితేందర్

న్యాయవిజ్ఞాన సదస్సులో పాల్గొన్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జితేందర్

మెదక్ అర్బన్, జనవరి 28 : జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కం సీనియర్ సివిల్ న్యాయమూర్తి జితేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను లైగింక వేధింపులకు గురిచేసే వ్యక్తులను చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, లింగ ఆధారిత హింసను నిరోధించాలని సూచించారు. సమాజంలో ఆడ, మగ అందరూ సమానమేనని తెలిపారు. జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, డీడబ్ల్యూవో హైమావతి, డీసీపీవో కరుణశీల, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రామశర్మ, ప్యానెల్ అడ్వకేట్ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి రవాణా చేస్తున్న నిందితుడి అరెస్టు

కొండపాక(కుకునూరుపల్లి), జనవరి 28 : గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నిందితుడిని కుకునూరుపల్లి పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన సంతోష్‌కుమార్ కుకునూరుపల్లి మండలంలోని మేదినిపూర్‌లో డెయిరీపామ్‌లో పనిచేస్తున్నాడు. మంగళవారం మేధినిపూర్ గ్రామశివారులో పెద్దమ్మ ఆలయం వద్ద నిషేధిత గంజాయి సరఫరా చేస్తుండనే సమాచారంతో కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో కలిసి పెద్దమ్మ ఆలయం వద్దకు రాగానే పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా, అతడిని పట్టుకొని బ్యాగులో తెరచి చూడగా నిషేధిత గంజాయి లభించింది. నిందితుడి వద్ద నుంచి 10.9 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

చిన్నశంకరంపేట, జనవరి 28 : ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమణకు గురి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ మన్నన్ హెచ్చరించారు. మంగళవారం చిన్నశంకరంపేట గ్రామశివారులోని కొత్త కుంట 363 సర్వే నెంబర్‌లోని 13 ఎకరాల భూమిని ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించిన సబ్ కలెక్టర్ ఇరిగేషన్ డీఈ శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు బౌండ్రీని ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డులను

హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తున్న తహసీల్దార్ మన్నన్

ఏర్పాటు చేశారు. ఇరిగేషన్ ఏఈ ప్రదీప్‌రెడ్డి, రెవెన్యూ ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మాఘ స్నానాలకు ఏడుపాయల ముస్తాబు

ఏడుపాయల వనదుర్గమాత ఆలయం ముందు టెంట్లు ఏర్పాట్లు

పాపన్నపేట, జనవరి 28 : ఏడుపాయల వనదుర్గమాత సన్నిధిలోమాఘ అమావాస్యకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. బుధవారం నుంచి జరిగే మాఘ స్నానాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి, జాతరకు హాజరయ్యే భక్తులు స్నానాలు చేయడానికి సింగూరు ప్రాజెక్టు నుంచి ఇటీవల ఘనపూర్ ఆనకట్టకు నీటిని వదిలారు. అవి మంగళం ఉదయం ఘనపూర్ ఆనకట్టకు చేరుకున్నాయి. ఏడుపాయల్లో మాఘ అమావాస్య సందర్భంగా జరిగే జాతరకు సుమారు లక్ష మంది వరకు భక్తులు హాజరవుతారని అధికారులు అంచనా వేశారు. మాఘ అమావాస్యకు ఏడుపాయల్లో పుణ్యస్నానాలు చేయడానికి తెలంగాణ,మహారాష్ట్ర ,కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు. మాఘ అమావాస్యకు మంజీరా నదిలో పుణ్యస్నానాలు చేస్తే పుణ్యం లభిస్తుతని భక్తుల విశ్వాసం. మాఘ స్నానాల కోసం సూమారు లక్షమంది వరకు భక్తులు ఏడుపాయలకు రానున్న దృశ్య వారికి అవసరమైన ఏర్పాట్లు చేపట్టాడానకి ఆలయ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. నాగుపాన్‌పల్లి వైపు నుంచి వచ్చే ప్రయాణికుల కోసం చెల్మె ల కుంట వద్ద పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. పోతంశెట్టి పల్లి వైపు నుంచి వచ్చె భక్తుల కోసం రెండో బ్రిడ్జి వైపు పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. అంతే కాకుండా ఏడుపాయల్లో ఎ లాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా సూమారు 230మంది పోలీసులతో ప్రతిష్ట మైన బందోబస్తు చర్యలు చేపట్టారు.

గరుడగంగ సరస్వతీ ఆలయం ముస్తాబు

మెదక్‌రూరల్, జనవరి 28 : గరుడగంగా మంజీర పుష్కరఘాట్‌లో మాఘ అమావాస్య స్నానాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సరస్వతీ ఆలయ నిర్వాహకులు దోర్బల రాజ మౌళి శర్మ తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో తరలి వచ్చి పుణ్యస్నానాలు ఆచరించి చదువుల తల్లి సరస్వతిమాత ,నాగదేవతను దర్శించుకోవాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, GURRAPU SUNIL, S/o. Gurrapu Rajaiah (Old Name), Resident of H.No. 5-28/2, Anthakkapet Village of Husnabad Mandal, Karimnagar Dist., Pin Code-505 466. My Name was Changed to GURRAPU SUBHASH, S/o. Gurrapu Rajaiah (New Name).

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయాలి

కలెక్టర్ రాహుల్‌రాజ్

చిన్నశంకరంపేట, జనవరి 28 : విద్యార్థిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం చిన్నశంకరంపేటలోని ఆదర్శ పాఠశాలలో ఈద్ పిస్తా విద్యా ఉత్సాహ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు 250 ప్రాజెక్టు నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. అనంతరం పదో తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రిన్సిపాల్, వాణికుమారి, ప్రవంతి మాజీ సర్పంచ్‌లు రాజిరెడ్డి, శ్రీమాన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టును పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి

చిన్నశంకరంపేట, జనవరి 28 : రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం చిన్నశంకరంపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలో రికార్డులను పరిశీలించారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయిసింధు, వైద్య సిబ్బంది ఉన్నారు.

పోషకాహారంపై మహిళలు దృష్టి పెట్టాలి

చిలిపిచెడ్, జనవరి 28 : మండలంలోని పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ సెంటర్‌లోని భవనాలను నర్సాపూర్ సీడీపీవో హేమ భార్గవి పరిశీలించారు. మంగళవారం మండల సూపర్‌వైజర్ సంతోషితో కలిసి మండలంలోని శిథిల వ్యవస్థలో ఉన్న అంగన్‌వాడీ భవనాల గురించి పైఅధికారుల దృష్టికి తీసుకుపోతమన్నారు. గ్రామాల్లో చిన్నారులకు పోషణ లోప నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామాల్లోని మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చండూర్‌లో అంగన్‌వాడీ సెంటర్‌లో భవనాన్ని పరిశీలిస్తున్న నర్సాపూర్ సీడీపీవో హేమభార్గవి

పైలట్ ప్రాజెక్టుకు దామరచెర్వు

రామాయంపేట, జనవరి 29 : రామాయంపేట మండలం దామమరచెర్వు గ్రామాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మండల పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. అర్హులైన వారికి నాలుగు పథకాలను అందిస్తున్నామని ఎమ్మెల్యే రోహిత్‌రావు సమక్షంలో బహిరంగంగగా ప్రకటించారు. తీరా ప్రభుత్వం అధికారులు పంపించిన లిస్టు చూసేసరికి అందులో లబ్ధిదారుల పేర్లు రాలేదు. ఆహార భద్రత పథకంలో 86 రేషన్ కార్డులకు , 11 కార్డు లు లబ్ధిదారులకు అందలేదు. ఇందిరమ్మ ఇండ్లు సైతం 125 మందికి మంజూరు కాగా, అందులో 95 మంది లబ్ధిరులకే ఇండ్లు మంజూరూరైనట్లు ఉంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో 36 మందికి 36 మంది లిస్టులో పేర్లు ఉన్నాయి. రైతు భరోసాలో రైతులను 918 మందిని ఎంపిక చేసి మొత్తం మంది రైతులకు రైతుబంధు వేశారు.

పంట పొలంలో పడి యువరైతు మృతి

వెల్దుర్తి, జనవరి 28 : పంట పొలానికి నీరు పెట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు పొలంలో బొర్లా పడి యువరైతు మృతిచెందిన ఘటన మాసాయిపేట మండలం హక్కీంపేటలో మంగళవారం చోటుచేసుకుంది. వెల్దుర్తి ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పత్తి చేతన్ కుమార్ (35) వ్యవసాయం చూస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజుమాదిరిగానే మంగళవారం ఉదయం పంటపొలానికి నీరు పెట్టడానికి వెళ్లిన చేతన్ కుమార్ ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య రజిత, చేతన్ కుమార్ తమ్ముడు వెంకటేశ్ పొలం వద్దకు వెళ్లి వెతకగా, పొలంలో బొర్లా పడి మృతిచెందాడన్నారు. భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

లింగంపల్లి రైతు వేదికలో చోరీ

రేగోడ్, జనవరి 28 : లింగంపల్లి రైతువేదికలో చోరీ జరిగిన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఎస్సై పోచయ్య తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లి రైతు వేదికలో వీడియోకాన్ఫరెన్స్ ఉందని ఏఈవో సుభాశ్ మంగళవారం ఉదయం రైతువేదిక వద్దకు వెళ్లి చూడగా తాళం పగులగొట్టి వీడియో కాన్ఫరెన్స్‌కు సంబంధించిన ఆరు మైకులు, కీబోర్డు, మౌస్ చోరీకి గురయ్యాయని తెలిపారు.దీని విలువ సుమారు రూ. 65 వేలు ఉంటుందని ఏఈవో ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

లింగంపల్లి రైతువేదిక వద్ద వివరాలు సేకరిస్తున్న ఎస్సై పోచయ్య

నేడు వేసవి కార్యాచరణ పనుల పర్యవేక్షణ

సిద్దిపేట కమాన్, జనవరి 28 : రానున్న వేసవిలో పెరిగే విద్యుత్ డిమాండ్‌కు తగ్గట్టుగా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలో చేపట్టిన వేసవి కాల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. పనులు సకాలంలో పూర్తి చేయడంతో వివిధ జిల్లాల పరిధిలో జరిగే విద్యుత్ సరఫరా తీరుతెన్నులను పరిశీలించేందుకు పలువురు అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమిస్తూ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ ఆదేశాలు జారీ చేశారని జిల్లా విద్యుత్ పర్యవేక్షక ఇంజినీర్ చంద్రమోహన్ తెలిపారు. బుధవారం సిద్దిపేటలో చేపట్టే వేసవి కాల కార్యాచరణ పనులను సిద్దిపేట జిల్లా నోడల్ అధికారి సాయిబాబా పర్యవేక్షిస్తారని తెలిపారు. పర్యవేక్షణ అనంతరం జిల్లాలోని ఏడీఈ,డీఈ, ఎస్‌ఈలతో సమీక్ష నిర్వహిస్తారని చంద్రమోహన్ తెలిపారు.

బండి సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

తూప్రాన్, జనవరి 28 : బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రజా యుద్ధ నౌక గద్దర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలని తూప్రాన్ దళిత సంఘాల నాయకులతో పాటు అఖిల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం తూప్రాన్ పట్టణంలోని ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం ఎదుట సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన ప్రజా గాయకుడు గద్దర్‌కు 'పద్మ' పురస్కారం ఇచ్చే విషయమై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. బండి సంజయ్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

తూప్రాన్‌లో ధర్నా, రాస్తారోకో నిర్వహిస్తున్న దళిత సంఘం నాయకులు

పరిస్థితి విషమించి మహిళ మృతి

రామచంద్రాపురం,జనవరి28: భర్త వేధింపులు తట్టుకోలేక ఓ మహిళ ఉరి వేసుకొని దవాఖానలో చికిత్స పొందుతూ విషమించి మృతి చెందిన సంఘటన కొల్లూర్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..బీహార్‌కి చెందిన జహంగీర్ తన భార్య సర్వారికాత్తుర్(20)తో కలిసి సంవత్సరం క్రితం కొల్లూర్‌కి వచ్చి సిగ్నిచర్ కన్‌స్ట్రక్షన్స్‌కి చెందిన లేబర్ క్యాంపులో నివాసం ఉంటున్నారు. వీరికి రెండు సంత్సరాల క్రితం వివాహం జరిగింది,11నెలల బాబు సంతానం ఉన్నాడు. తరచూ భార్యభర్తలు ఇద్దరు గొడవ పడేవారు. 26తేదీన కూడా వీరిద్దరి మధ్య గొడవ జరగడంతో ఇంట్లోకి వెళ్లి ఉరి వేసుకుంది. ఈ విషయాన్ని పక్కనే నివాసం ఉండేవారు గమనించి ఆమెను కాపాడారు. ఆ రోజు బాగానే ఉన్నప్పటికీ మరుసటి రోజు ఆమెకు ఇబ్బంది కావడంతో ఆమె భర్త బీరంగూడలోని ప్రైవేట్ దావాఖానకు తీసుకువెళ్లడంతో అక్కడ టెస్టులు చేసిన తర్వాత అడ్మిట్ చేయడానికి డబ్బులు లేకపోవడంతో గాంధీ దవాఖానకు తీసుకువెళ్లాడు. అక్కడ చికిత్స పొందుతు మంగళవారం మృతి చెందింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్ గడువు పెంపు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 28: ఓపెన్ స్కూల్ సొసైటీలో టెన్త్, ఇంటర్మీడియెట్ అడ్మిషన్లకు తత్కాల్ స్కీం కింద ఈనెల 29 వరకు గడువు పెంచినట్లు మద్దూరు మండలంలోని రేబర్తి ఉన్నత పాఠశాల కో ఆర్డినేటర్ జి.వరద రాజు మంగళవారం ప్రకటనలో తెలిపారు. విద్యపై మక్కువ ఉండి మధ్యలో చదువు మానేసిన గృహిణులు, ఉద్యోగ ప్రమోషన్ కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్: 9948250886, 95731 01312 నంబర్లలో సంప్రదించాలన్నారు.

రేపు డిగ్రీ కళాశాలలో మహిళ లకు జాబ్ మేళా

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 28 : మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం, మహిళా సాధికారత విభాగాల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ప్రముఖ ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ సంస్థ సౌజన్యంతో 30న మహిళా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మంగళవారం ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ఈ నియామకాలకు పదో తరగతి, ఇంటర్ లేదా డిగ్రీ పాసైన లేదా ఫెయిల్ అయిన యువతులు అర్హులన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ. 12,152 వేల వేతనంతో పాటు రూ.1500 అటెండెన్స్ బోనస్, ఉచిత వసతి సౌకర్యం, భోజన వసతులు కల్పించనున్నారు. ఎంపికైన అభ్యర్థులకు రెండు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఆసక్తి గల మహిళలు ఉదయం 9.30 గంటల నుంచి కళాశాలలో జరిగే సర్టిఫికెట్ పరిశీలనకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. వివరాలకు 9849152712 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 28 : ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఆరుగ్యారెంటీ అమలు తుతూ మంత్రంగా చేస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్‌కార్డుల జాబితాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారి పేర్లు మాత్రమే ఉన్నాయన్నారు. అధికారులు సమగ్రంగా సర్వే చేసి అర్హులైన పేదలకు అందజేయలన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

పాపన్నపేట, జనవరి 28 : క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడినవారు కుంగిపోక గెలిచినవారు గర్వపడక క్రీడాస్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు మండల కేంద్రమైన పాపన్నపేట లో మంగళవారం రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడాకారుల ఎంపిక జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇందులో సీనియర్ మెన్స్, సబ్ జూనియర బాయ్స్ అండ్ గర్ల్స్‌క్రీడాకారుల ఎంపిక కొనసాగింది. మొత్తం 36 మంది క్రీడాకారుల ఎంపికైనట్లు పీడీ రమేశ్ వెల్లడించారు. కార్యక్రమంలో నరేందర్ గౌడ, సాయినాథ్‌రావు, అసోసియేషన్ సభ్యులు గోపాల్, కుమార్, రవి, శ్రీకాంతశివ, శశి, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్‌గౌడ్, హెచ్ఎం మహేశ్వర్, మోహన్‌రాజ్ ఉన్నారు.

కొనసాగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

నేడు కర్నాల్‌పల్లిలో కల్యాణోత్సవం

గటాన్ని ఊరేగిస్తున్న గౌడకులస్తులు

చేగుంట, జనవరి 28 : కర్నాల్‌పల్లిలో బుధవారం జరిగే శ్రీరేణుక ఎల్లమ్మ జమదగ్నిల కల్యాణ మహోత్సవానికి గౌడ సంఘం, గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ జనగామ రాములుగౌడ్,కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం అమ్మవారికి పుట్ట బంగారం బోనాల ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నరేందర్ గౌడ, సాయినాథ్‌రావు, అసోసియేషన్ సభ్యులు గోపాల్, కుమార్, రవి, శ్రీకాంతశివ, శశి, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్‌గౌడ్, హెచ్ఎం మహేశ్వర్, మోహన్‌రాజ్ ఉన్నారు. వారు నేటి అమ్మవారి కల్యాణమహోత్సవంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొనున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రవీన్‌గౌడ్, జనగామ ఎల్లాగౌడ్, బాల్‌రాజ్‌గౌడ్, వెంకట్‌రాం గౌడ్ సంఘం సభ్యులు ఉన్నారు.

దాడికి పాల్పడి ఏఈ పై చర్యలు తీసుకోవాలి

కొల్చారం, జనవరి 28: వార్తా కవరేజీకి వెళ్లిన విలేకరిపై దాడికి పాల్పడిన విద్యుత్ ఏఈపై చర్యలు తీసుకోవాలని మంగళవారం కొల్చారం పోలీస్‌స్టేషన్ వద్ద పలువురు విలేకరులు డిమాండ్ చేశారు. బాధిత విలేకరి రామకృష్ణ కథనం ప్రకారం.. కొల్చారం విద్యుత్ ఏఈ హైమద్ అలీ అధికారిక పనులు చేసేందుకు డబ్బులు అడుగుతున్నాడు అని పలువురు బాధితుల నుంచి వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఏఈని వివరణ కోరుదామని కొల్చారంలోని ఆయన కార్యాలయానికి వెళ్లారు. అక్కడ అధికారిక పనివేళలో కార్యాలయంలో ఏఈ నిద్రిస్తూ కనిపించడంతో వీడియోలు, ఫొటోలు తీశారు. అనంతరం ఏఈ నిద్రలేచిన వెంటనే డబ్బులు అడుగుతున్నారంటు ఏఈపై పలు ఆరోపణలు తన దృష్టికి వచ్చినట్లు విలేకరి ఏఈని ప్రశ్నించారు. దీంతో ఏఈ ఆవేశానికి లోనై '' నువ్వు వార్తా కవరేజీకి వచ్చావా నన్ను బ్లాక్ మెయిల్ చేయడానికి వచ్చావా'' అంటూ యు బ్లాక్‌మెయిలర్, చీటర్ అని నిందిస్తూ చేయిచేసుకున్నారు. తన పట్ల ఏఈ ప్రవర్తనను నిరసిస్తూ సదరు విలేకరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విధినిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ కార్యాలయంలో నిద్రించడమే కాకుండా ప్రశ్నించిన విలేకరిపై దాడికి పాల్పడడాన్ని తాము ఖండిస్తున్నామని, ఏఈపై వెంటనే చర్యలు తీసుకోవాలని కొల్చారం విలేకరుల సంఘం సభ్యులు డిమాండ్ చేశారు.

ఏఈ వివరణ

నేను నిద్రపోలేదు. నాకు ఆరోగ్యం బాగుండలేదు. ఫీల్డ్ మీద తిరిగి తిరిగి రావడంతో తలనొప్పిగా ఉందని ట్యాబ్లెట్ వేసుకుని పదినిమిషాల పాటు కార్యాలయంలో బెంచీపై పడుకుని విశ్రాంతి తీసుకున్నా. పది నిమిషాల తర్వాత లేచి వినియోగదారులతో మాట్లాడాను. విలేకరి తనపై తప్పుడు ఆరోపణలు ఉన్నాయని అడగడంతో రుజువు చేయాలని కోరాను.

వ్యక్తి అదృశ్యం..

మునిపల్లి, జనవరి 28 : ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోని బుసారెడ్డిపల్లిలో మంగళవారం చోటుచేసుకుంది.. మునిపల్లి ఎస్సై రాజేశ్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. సదాశివపేట మండలంలోని మలపాడ్ గ్రామానికి చెందిన తలారి మోహన్ (38) సోమవారం ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు దిగులుతో బుసారెడ్డిపల్లి గ్రామ శివారులోని సింగూరు ప్రాజెక్ట్ సమీపంలో తనిఖీలు చేపట్టడంతో సింగూరు ప్రాజెక్ట్ వద్ద నిర్వహించే బోటింగ్ వద్ద మోహన్ బట్టలు, చెప్పులు,వెంట తెచ్చుకున్న గొడ్డలి ఉండడంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురై మోహన్ తల్లి తలారి పులమ్మ మునిపల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అంతకు ముందే సింగూ రు ప్రాజెక్ట్‌లో కుటుంబ సభ్యులు గాలింపు చేయించినట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఎస్సై తెలిపారు.

రేపటి నుంచి కుష్టు వ్యాధిపై అవగాహన

మెదక్, జనవరి 28 (నమస్తే తెలంగాణ) : కుష్టు వ్యాధి మైకో బాక్టీరియమ్ లేప్రసీ అనే బ్యాక్టీరియా ద్వారా సోకుతుందని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యాధికారులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీరాం తెలిపారు. జాతీ య కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఒక రోజు జిల్లా లేప్రోసి నోడల్ సిబ్బందికి శిక్షణ శిబిరాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ నెల 30 నుండి ఫిబ్రవరి 13 వరకు ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తామన్నారు. శిబిరంలో జిల్లా లేప్రోసి అధికారి డాక్టర్ నవీన్ కుమార్, పారా మెడికల్ అధికారి శంకర్ రాథోడ్, డీపీఎంవోలు జాఫర్, లక్ష్మణ్, రాములు, సంతోష్, ప్రవీణ, లేప్రసీ నోడల్ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయానికి మైక్‌సెట్ బహూకరణ

నిజాంపేట, జనవరి 28 : కల్వకుంట గ్రామ పంచాయతీ కార్యాలయానికి మంగళవారం సదాశివ రైస్ ఇండస్ట్రీస్ యజమాన్యం నూతన మైక్‌సెట్‌ను బహూకరించినట్లు పంచాయతీ కార్యదర్శి కవిత తెలిపారు. ప్రభుత్వ ప్రకటనలు అధికారుల ద్వారా గ్రామస్తులకు చేరవేయుటకు మైక్‌సెట్ ఉపయోగపడుతుందని, దాతలకు కార్యదర్శి కృతజ్ఞతలు తెలిపారు.

బహుమతుల ప్రదానం

బహుమతులతో విద్యార్థులు

నిజాంపేట, జనవరి 28 : కల్వకుంట లోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సనం సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆటలు, ఉపన్యాస పోటీలను నిర్